

4లో

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు


# జర్నలిస్ట్ వార్త

RNI NO:Title-Code:-TELTEL02102

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 306 బుధవారం 4 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు

- హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం
- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ



హైదరాబాద్,డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు.

మిగతా 2లో.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



చండీఘడ్, డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది‘ అని పేర్కొన్నారు. ‘చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు.


మిగతా 2లో

## ర్యాంకుల పేరిట కాలేజీలు ఒత్తిడికి గురి చేయవద్దు

అత్యవసరమైతే నా నెంబర్‌కు ఫోన్ చేయండి: విద్యార్థుల కోసం ఫోన్ నెంబర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి

విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని విజ్ఞప్తి

అవసరమైతే తన ఆఫీసు నెంబర్ 86880 07954కు ఫోన్ చేయాలని సూచన



2లో.

## ఫిబ్రవరి1వ తేదీ నుంచి ‘బిల్డ్ నౌ ’విధానం అమల్లోకి

ఇంటి పర్మిషన్లు ఇక ఈజీ

భవనాలు, లే ఔట్ల అనుమతులకోసం కొత్త విధానం

స్థిరాస్తిరంగంలో హైదరాబాద్ టాప్‌లోఉంది

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



2లో.

## హైడ్రాకు భారీగా నిధులు



2లో.

రూ.50 కోట్ల నిధులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ

కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలు కోసం నిధుల విడుదల

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం

4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు

ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు

ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన

లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

5లో.

## హరీశ్‌రావుపై కేసు నమోదు

- పంజాగుట్ట ఠాణాలో కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు
- తమ ఇంట్లో 20 ఫోన్లు ట్యాపింగ్ చేయించారని ఆరోపణ
- కోర్టు ఆదేశాలతోనే కేసు నమోదైందని వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, రిటైర్డ్ డిసిపి రాధాకిషన్ రావుపై పంజాగుట్ట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. తన ఫోన్ ట్యాప్ చేశారని కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేయడంతో పంజాగుట్ట పోలీసులు హరీష్ రావు, రాధాకిషన్ రావుపై 120(బి), 386,409,506, రెడ్ విత్ 34, ఐటియాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తన ఫోన్ ట్యాప్ అయిందని చక్రధర్ గౌడ్ గతంలో జూబ్లీహిల్స్ ఎసిపి, డిజిపికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే కొద్దిరోజుల క్రితం జూబ్లీహిల్స్ ఎసిపి చక్రధర్ గౌడ్‌ను విచారణకు పిలిచి ఫోన్ ట్యాపింగ్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆధారాలు ఉంటే వెంటనే సమర్పించాలని చెప్పారు. సిద్ధిపేటలో రాజకీయంగా తనకు అడ్డు వస్తున్నానని హరీష్ రావు టాస్క్‌ఫోర్స్ అప్పటి డిసిపి రాధాకిషన్‌రావుతో కలిసి తన ఫోన్, భార్య, డ్రైవర్, బంధువుల ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని, అరెస్టు చేసి టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు ముందుకు తీసుకుని వెళ్లారని తెలిపారు. తర్వాత బెయిల్‌పై బయటికి వచ్చిన తర్వాత నుంచి తనకు బెదిరింపు మెసేజ్‌లు వస్తున్నాయని పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో పోలీసులు రెండుసార్లు విచారణ చేశారు.

మిగతాది 2లో...

## పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు

రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం

కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం

త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా





2లో.

# ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు

**(మొదటి పేజీ తరువాయి)**

గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాధ్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్దమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 మురికివాడల్లో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడానికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు. ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చాలన్న సంకల్పంతో పస రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావలసిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడించారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుని పదేళ్లు కాలం వెళ్లదీశారని ఆరోపించారు. పదేళ్లు పాలించి పది పైసలు కూడా నగరం కోసం ఖర్చు చేయని బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలను గుప్పిస్తున్న ప్రతిపక్షం పై మండిపడ్డారు. మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకుని చిరస్థాయిగా జీవించి చూపించాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి ప్యాలెస్ లో ఉండడం సరికాదన్నారు. కాగా ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.5827 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ఆయన ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను ఆయన అందించారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్‌తో కూడిన కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్‌వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం ఫిబ్రవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

## హరీశ్‌రావుపై కేసు నమోదు

**(మొదటి పేజీ తరువాయి)** బీఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని, తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు యాపిల్ కంపెనీ ద్వారా తనకు అలర్ట్ మెసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. గంటన్నర పాటు పోలీసులు విచారణ చేసి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని తెలిపారు. అప్పటి టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి హరీష్ రావుకు సరెండర్ అవ్వాలని, లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారని చెప్పారు. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, తాము చెప్పినట్లు వినకపోతే తన కుటుంబాన్ని అంతం చేస్తామంటూ అప్పటి ట్రాన్స్‌పోర్టు డీసీపీ రాధా కిషన్ రావు బెదిరింపులకు దిగారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశానని తెలిపారు.

## హైడ్రాకు భారీగా నిధులు

**(మొదటి పేజీ తరువాయి)** వాహనాలను కొనుగోలు చేసేందుకు హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇచ్చింది. ఈ మేరకు హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను విడుదల చేస్తూ తెలంగాణ పురపాలక శాఖ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది. హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గంలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పోరేషన్‌లోని అల్మాస్‌గూడ గ్రామంలో శ్రీవెంకటేశ్వర కాలనీలోని పార్క్ స్థలంలో ఏర్పాటు చేసిన రెడిమేడ్ కంటైనర్‌ను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ తిరుమలేశ్ ఆధ్వర్యంలో జేసీబీతో తొలగించారు.

## నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

**(మొదటి పేజీ తరువాయి)**

ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యాంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

## ర్యాంకుల పేరిట కాలేజీలు ఒత్తిడికి గురి చేయవద్దు

### అత్యవసరమైతే నా నెంబర్‌కు ఫోన్ చేయండి: విద్యార్థుల కోసం ఫోన్ నెంబర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త):
అత్యవసరమైతే విద్యార్థులు తనను సంప్రదించవచ్చని... ఆత్మహత్య చేసుకోవద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంటర్ కాలేజీల్లో విద్యార్థుల మరణాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... పది రోజుల్లో ముగ్గురు విద్యార్థుల ఆత్మహత్య బాధాకరమన్నారు.కాలేజీ యాజమాన్యం ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురి చేసే విధానాలు విడనాడాలని సూచించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అత్యవసరమైతే తన ఆఫీసు ఫోన్ నెంబర్ 86880 07954కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాదు, minister.rand-bc@gmail.com ఈ-మెయిల్ ఐడీ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు.

## ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 'బిల్డ్ నౌ 'విధానం

హైదరాబాద్,డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త):
భవనాలు, లే ఔట్ల అనుమతులు, ఆక్యుపెన్సీ పత్రాల జారీ, భూ వినియోగ మార్పిడి వంటి సేవల పరిష్కారానికి ప్రభుత్వం 'బిల్డ్ నౌ ' పేరుతో కొత్త విధానాన్ని తీసుకొస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 60 శాతం మంది జనాభా పట్టణాలు, నగరాల్లోనే నివసిస్తున్నందున భవన నిర్మాణంపై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టరాని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పురపాలక శాఖ ఆధ్వర్యంలో సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన పలు విషయాలను మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే ప్రజలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. స్థిరాస్తి రంగంలో హైదరాబాద్ టాప్‌లో ఉందని, 11 శాతం గ్రోత్ రేట్‌ను సాధించిందని మంత్రి తెలిపారు. ఇక్కడ నివసించే ప్రజలే అధికంగా గృహ నిర్మాణాలు చేపడుతూ గృహ రుణాలు ఎక్కువగా తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. 1,30,000 గృహ అవసరాల యూనిట్స్‌కు డిమాండ్ రాజకీయ సిద్ధాంత పరంగా తమకు విభేదాలు ఉన్నా రాష్ట్రం కోసం చేసే అభివృద్ధి పనులను ఇంకా మెరుగ్గా ముందుకు తీసుకెళతామని ఆయన తెలిపారు. 467 మంది అల్ట్రా హై నెట్‌వర్క్ ఉన్న కుటుంబాలు మన హైదరాబాద్‌లో ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ సంఖ్య బెంగళూర్ కన్నా ఎక్కువ అని ఆయన అన్నారు. 10 లక్షలమంది ఐటీ ఉద్యోగులు మన హైదరాబాద్‌లోనే పని చేస్తున్నారని ఆయన తెలిపారు. గ్లోబల్ కెపబులిటీ సెంటర్లు కంపెనీలు అన్ని హైదరాబాద్‌కు పెద్దఎత్తున వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వచ్చే మూడు ఏళ్లలో నగరంలో 34 నుంచి 37 లక్షల మిలియన్ ఎస్ఎఫ్‌టి ఏరియా అవసరం ఉందన్నారు. 1,30,000 గృహ అవసరాల యూనిట్స్‌కు కూడా డిమాండ్ పెరుగుతుందన్నారు. 2024 సంవత్సరంలో కొత్త భవన నిర్మాణాలు, లే ఔట్‌ల అనుమతులు 22 శాతం పెరిగాయన్నారు. 2024 లో ప్రపంచంలో అభివృద్ధి చెందిన నగరాలకు సంబంధించి మొదటి 5 స్థానాల్లో హైదరాబాద్ ఉందన్నారు. భవిష్యత్‌లో మొదటి స్థానం హైదరాబాద్ ఉండేలా సిఎం రేవంత్ లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. ఏఐ ఆధారిత ఆన్‌లైన్ బిల్డింగ్, లే ఔట్ అప్రూవల్ పోర్టల్ సేవలు తెలంగాణ ప్రారంభించబోతున్నామని ఆయన తెలిపారు. డ్రాయింగ్ అప్రూవల్‌కు చాలా రోజుల సమయం పడుతుందని, ప్రస్తుతం తాము తీసుకొచ్చే ఈ కొత్త విధానం ద్వారా త్వరగా అనుమతులు మంజూరు అవుతా యని ఆయన తెలిపారు. అక్యుపెనీ సర్టిఫికెట్స్ జారీ, అనధికార నోటీసుల జారీకి చెక్ పెట్టడానికి 'బిల్డ్ నౌ ' పేరుతో అప్లి కేషన్ తీసుకురావాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

ఈ అప్లికేషన్ దేశంలోనే అత్యంత వేగవంతమైన అప్రూవల్ పోర్టల్ గా మారనుందన్నారు. ఏఐ అసిస్టెన్స్ ద్వారా వాట్సాప్ చాట్ ద్వారా పూర్తి సమాచారం పౌరులు తెలుసుకోవచ్చన్నారు. ప్రాపర్టీ కి సంబంధించి అనుమతి, డిజైన్స్, లీగల్ డాక్యుమెంట్స్, జిఓ వివరాలు కూడా తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. అన్ని బిల్డింగ్‌ల సమాచారం ఒకే సర్వేలో ఉంచడంతో ప్రజలు తమకు కావాల్సిన సంచారం తెలుసుకోవచ్చన్నారు. బ్యాంక్ లు ఎటిఎంలో ఏర్పాటు చేసినట్టు ఈ కియోస్క్‌లను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. నాన్ హైరైజ్ బిల్డింగ్ అనుమతికి సంబంధించి సమయం 22 రోజుల నుంచి 15 రోజులకు తగ్గుతుందని, డిజిటల్ గవర్నెన్స్ లో భాగంగా ఈ ఏఐ ఆధారిత సేవలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 2025 నుంచి అందుబాటులోకి రానున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, డిటిసిపి ఇన్‌చార్జీ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్‌డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్దతిన పంచాయతీలు బీసీలకు రిజర్వ్ చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్దమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు. అతి తక్కువగా నాగంగాపురం (4 ఎంపీటీసీలు) వంగర (4 ఎంపీటీసీలు), పస్రి (5 ఎంపీటీసీలు), తాడేపల్లి (5 ఎంపీటీసీలు),అదిలాబాద్ (5 ఎంపీటీసీలు) పాద్మానగర్ (5 ఎంపీటీసీలు) ఉన్నారు. అయితే ప్రతీ మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా పంచాయత్ రాజ్ చట్టంలో మార్పులు తీసుకురానున్నారు.

# విద్యా నైపుణ్యాలను పెంచండి

## బోథ్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆడే గజేందర్

బోథ్/ డిసెంబర్03(జర్నలిస్ట్ వార్త):

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంచే విధంగా, వారిని అన్ని రంగాల్లో నిష్ణాతులు ఇయ్యే విదంగా ఉపాధ్యాయులు బోధించాలని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం సోనాల మండల కేంద్రంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను తమకు అనుకూలంగా మార్చుకొని పట్టుదలతో విద్య నేర్చుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యార్హతలు కలిగిన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 500 కోట్లు కేటాయించిందన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి



ఖాళీలను భర్తీ చేసి ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుతోందని తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు సెలవు దినాల్లో కూడా ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. సోనాల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో శిథిలావస్థలో ఉన్న ప్రహరీ గోడ నిర్మాణానికి, ఇతర మౌలిక వసతులు కల్పనకు, నూతన మండలంలో



అవసరమయ్యే జూనియర్ కళాశాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి ఈ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పట్టణ అధ్యక్షుడు చెట్లపల్లి అనిల్, సీనియర్ నాయకులు గాజుల పోతన్న బోథ్ మాజీ ఎంపిటిసిలు కుర్మే మహేందర్, చట్ల ఉమేష్, షేక్ నాజర్ అహ్మద్, విజయ భాస్కర్ రెడ్డి, కసిరి పోతున్న,అంకుష్, రాజేష్, పవన్, శ్రీధర్ ముండే, సత్యనారాయణ, భోజన్న, హరీసింగ్ టిపిసిసి సోషల్ మీడియా విభాగం ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ ఒత్తుల రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేసిన ఆడే గజేందర్



బోథ్/ డిసెంబర్03(జర్నలిస్ట్ వార్త): సోనాల గ్రామం నందు గ్రామ పారిశుద్ధ కార్మికులకు బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్, గాజుల పోతన్న లు పారిశుధ్య కార్మికులకు మంగళవారం స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు లేకుంటే మనం లేమని వారు చేసే సేవలు ఎనలేని వని గుర్తు చేశారు. కార్మికులకు పరిశుద్ధ డాక్టర్లుగా సంబోధిస్తూ వారికి గౌరవాన్ని ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి, సోనాల గ్రామ అధ్యక్షులు అనిల్, జిల్లా అధికార ప్రతినిధి చంటి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల,ఎక్స్ ఎంపీటీసీలు షేక్, కుర్మే మహేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉమేష్ బోథ్ మార్కెట్ డైరెక్టర్ ఇసురు పటేల్ సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, కసిరె పోతన్న, అంకుష్, బలిరాం హరి సింగ్, పవన్, రాజేష్, అమృత్ రావు, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు బ్యాటరీ సైకిల్ లను అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్



రాయపర్తి/డిసెంబర్ 3(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు వికలాంగులకు మంగళవారం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బ్యాటరీ సైకిళ్లను అందజేశారు.నిరుపేద వికలాంగులకు అండగా నిలబడాలని ఉద్దేశంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.వికలాంగులు వైకల్యం తో బాధపడకుండా మనోధైర్యంతో ముందుకుసాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు,తెలంగాణ ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్, సాయికిరణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆడే గజేందర్



బోథ్/ డిసెంబర్ 03 (జర్నలిస్ట్ వార్త): సోనాల మండలం యందు మండల కేంద్రం లో కోస్మెట్టి దేవిధాస్ కుటుంబాన్ని, పారిడి బి కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దేవ్ రావ్ కుటుంబాన్ని, దేవుళ్ళ నాయక్ తాండ లోని ఆడే వినోద్ కుటుంబాన్ని మంగళవారం ఆడే గజేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు కుటుంబాలకు అండ ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంసి చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి సోనాల గ్రామ అధ్యక్షులు చెట్లపల్లి అనిల్ , జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, రమేష్ బత్తుల , మాజీ ఎంపీటీసీలు కుర్మే మహేందర్, షేక్, పిఏసి ఏస్ డైరెక్టర్ ఉమేష్, సీనియర్ నాయకులు గాజుల పోతన్న , విజయ్ భాస్కర్ రెడ్డి, కసిరే పోతున్న , ముండేశ్రీధర్, హరి సింగ్, బాలాజీ, అంకుష్, బలిరాం తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేసిన తల్లాడ ఎంఈఓ దామోదర్ ప్రసాద్



తల్లాడ /డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండల కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఎం ఆర్ సి నందు మంగళవారం వికలాంగుల దినోత్సవం కార్యక్రమం నిర్యహించారు. అంగవైకల్యం గల విద్యార్థుల కు ట్రై సైకిల్స్, వీల్ చైర్స్ ను అందింజేశారు. ఈ కార్యక్రమం లో తల్లాడ ఎంఈఓ దామోదర ప్రసాద్ ,వికలాంగుల పిల్లలు వారి తల్లిదండ్రులు,స్కూలు టీచర్స్. తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు



రాయపర్తి/డిసెంబర్03(జర్నలిస్ట్ వార్త):
రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్,రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కంది ప్రభాకర్, పోగులకొండ వేణు, ఓంకార్, చందు రామ్, రామ్ చంద్రు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరాలపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ





ఐనవోలు/డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగఆదేశాల మేరకు మంగళవారం ఐనవోలు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులుచింత అశోక్ ఆధ్వర్యంలో కక్కిరాలపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ వేయాగ అధ్యక్షులుగా ఆరూరి అశోక్ కోశాధికారిగా కంజర్ల రవీందర్ఉపాధ్యక్షులుగా కంజర్ల స్వామికార్యదర్శిగా బర్ల వేణుముఖ్య సలహాదారులుగాఆరూరి బాబు శివమణి కంజర్ల తిరుపతికంజర్ల అజయ్ డిజెకార్యవర్గ సభ్యులుఆరూరి మహేష్కంజర్ల నాగరాజ్ కంజర్ల ఏలియాతూళ్ళ కుమార్ లను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలి

## =వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ,



తల్లాడ/డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు.తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ రత్న మనోహర్ ,ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.ప్రస్తుతం ధ్వని కాలుష్యం వాయు కాలుష్యం భూమి కాలుష్యం జరుగుతున్నదని దీనివల్ల అనేకమైన తీవ్ర పరిణామాలు కు మనుషులు, జంతువులు గురి అవుతున్నారు. వాటిని నియంత్రించడం కోసం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశామన్నారు. ముఖ్యంగా విపరీతమైన ధ్వని శబ్దాలు అయినా డీజే సౌండ్ లు వాహనాల హారను శబ్దాలు వల్ల చెవిలోని కర్ణ బేరికి వందనం పడడంతో పాటు రంధ్రం పడటంతో పాటు గుండె స్పందనలు పెరిగి హార్ట్ ఎటాకు లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. విపరీతంగా ప్లాస్టిక్ పదార్థాలను వాడటం వల్ల లేదా వాటిని తగలబెట్టడం వల్ల భూమి కాలుష్యం, వాయు కాలుష్యం జరిగి శ్వాసకోశ జబ్బులు మరియు క్యాన్సర్ లాంటివి వచ్చే ప్రమాదం ఉందని అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , హెల్త్ సూపర్వైజర్స్ భాస్కర్, పెద్ద పుల్లయ్య కమల భద్రమ్మ ,ఝాన్సీ లక్ష్మి మరియు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి పరుపాటి చేయూత



రాయపర్తి/డిసెంబర్0 3(జర్నలిస్ట్ వార్త):
మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జలగం లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం మృతుని కుటుంబానికి 50 కేజీ ల బియ్యం,నిత్యవసర వస్తువులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, బైరు యాకయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్ట్ కు మామునూర్ అనువైన ప్రదేశం

## - వరంగల్ ఎదుగుదలకు ఇదొక అవకాశం



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మంగళవారం ఎయిర్ పోర్ట్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆర్కిటెక్ట్ డిజిఎం మల్లిక, ఏజీఎం సివిల్ ఇంజనీర్ జి.నటరాజ్, శ్రీనివాస్ భార్గవ్ లతో పాటు వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వరంగల్ తహశీల్దార్ నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ పనులను ఆప్టికల్ సర్వే నిర్వహించుటకు నిపుణుల బృందం డిల్లీ నుండి వచ్చారని, వారు ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలను ఆప్టికల్ సర్వే నిర్వహించడమైందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ డీజీఎం మల్లికా మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి మామునూర్ ప్రాంతం అనువైన ప్రదేశమని, ఇక్కడ ఎయిర్పోర్ట్ నిర్మించినట్లయితే వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాలు పారిశ్రామిక కేంద్రంగా ఎదుగుటకు ఒక మంచి అవకాశం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డిల్లీ పర్యటన సందర్భంగా మామునూరు ఎయిర్ పోర్ట్ పై కేంద్ర మంత్రిత్వ శాఖకు నివేదికలు అందించిన అనంతరం కేంద్ర మంత్రిత్వ శాఖ చొరవ తీసుకుని కేంద్ర బృందాన్ని ఆప్టికల్ సర్వే నిర్వహించి, నివేదికలు సేకరించించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, సర్వే ల్యాండ్ ఏడి భోజరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫోన్ పోతే సిఇఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

## -పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**వరంగల్,03డిసెంబర్ (జర్నలిస్ట్ వార్త ):**
సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని తక్షణమే సిఇఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు.హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ–కమ్యూనికేషన్ సిఇఈఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి,సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ, ఇన్స్పెక్టర్ సతీష్,హోమ్ గార్డ్ అశోక్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ఛార్జ్ షీట్ విడుదల చేసిన కొండేటి శ్రీధర్



వరంగల్,03డిసెంబర్(జర్నలిస్ట్ వార్త ):6మోసాలు,66 అబద్ధాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జ్ షీట్ విడుదల చేయడంలో భాగంగా మంగళవారం వరంగల్ లోని రత్న హోటల్లో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ ప్రముఖ్ బన్న ప్రభాకర్,నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ పాపారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు జలగం రంజిత్,రాణా ప్రతాప్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ం

## పుస్తక నిర్వహణలో నిబంధనలు పాటించాలి

### -ఏపీఎం వేణు,సిబిఓ ఆడిటర్ వెంకట్



వర్ధన్నపేట,03డిసెంబర్(జర్నలిస్ట్ వార్త): గ్రామైక్య సంఘాల సహాయకులు వివోలు పుస్తక నిర్వహణలో నిబంధనలు పాటించాలని వర్ధన్నపేట ఏపిఎం వేణు,సెర్ప్ సిబిఓ ఆడిటర్ వెంకట్ లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ కార్యాలయంలో సెర్ప్ సీఈఓ మేడం ఆదేశానుసారం వరంగల్ జిల్లా డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచన మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంతర్గత ఆడిట్ ను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా వివో లను ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్2024 వరకు జరిగిన లావాదేవీల రసీదు, ఓచర్ సపోర్ట్ బిల్లులతోపాటు పలు రికార్డులను పరిశీలించారు.ఆడిట్లో గుర్తించిన లోపాలను నివేదిక రూపంలో జిల్లా,రాష్ట్రస్థాయి అధికారులకు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. రికార్డుల నిర్వహణలో కొట్టివేతలు దిద్దుబాట్లు తోపాటు ఎలాంటి పొరపాట్లు పునరావృత్తం అయినట్లయితే శాఖ పరమైన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ ఆడిట్ పరిశీలనలో ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ,సీబీఓ ఆడిటర్ వెంకట్,సీసీలు గోలి కొమరయ్య,టి రమేష్, వివో ప్రతినిధులు హైమ,సునీత,నజీమా,వివోఏలు పద్మ,సుభద్ర,లలిత,స్రవంతి,విజయ,రాణి, కంప్యూటర్ ఆపరేటర్ మురళి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాశి రాంబాయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం అందజేత...

### - మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు ,పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా





వర్ధన్నపేట/డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): కొత్తపల్లి గ్రామానికి గ్రామ మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు,పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా వైకుంఠ రథం వితరణ చేశారు.మంగళవారం వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా లు ఉపాశి రాంబాయమ్మ, కౌడగాని సోమయ్యల జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని తయారు చేపించి గ్రామపంచాయతీకి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మరణించిన సమయంలో అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నారని ఉపాశి రాంబాయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం గ్రామపంచాయతీకి అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు వీరి సేవలను కొనియాడుతూ గ్రామ ప్రజల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతూ అభినందించారు.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ,డిసెంబర్ 3(జర్నలిస్టు జర్నీ న్యూస్): గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

# కౌలు రైతుల ప్రజా దర్బార్ ను విజయవంతం చేయాలి

### రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న



బోథ్ /డిసెంబర్ 03 (జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలం లోని కనుగుట్ట గ్రామ కౌలు రైతులతో కలిసి హైదరాబాద్ లో నిర్వహించే కౌలు రైతుల ప్రజా దర్బార్ ను విజయవంతం చేయాలనీ రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. కౌలు రైతులకి ఎల్ఈసీ కార్డులతో పాటు, విత్తనాలు కొనుక్కోవడానికి, పంట నష్టపోతే నష్టపరిహారం, వచ్చే విదంగా, తను పండించిన పంటను అమ్ముకునే విదంగా, రైతులకి రైతు భరోసా నిదులిప్పించే విదంగా ప్రయత్నం చేయాలనీ రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి దాదాపుగా 75 మంది కౌలు రైతులను తీసుకొని వెళ్లడం జరుగుతుందని .ఆదిలాబాద్ జిల్లాలో 28763 మంది కౌలు రైతులున్నారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1లక్ష 17 వేలకు పైగా కౌలు రైతులు ఉన్నారని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 13 సెప్టెంబర్ 2023 సంవత్సరంలో ఎన్నికల మీనిఫెస్టోలో ఆరు గ్యారంటీలలో భాగంగా కౌలు రైతులకు రైతు భరోసా నిధులు ఇస్తామని చెప్పడం జరిగిందని %శ్రీ%. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ అయిపోయింది, ప్రస్తుతం రబి సీజన్ ప్రారంభం అయినా ఇంతవరకు కూడా రైతు భరోసా ఇవ్వలేనటువంటి పరిస్థితి దాపూరించిందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి,అటవీ హక్కు పత్రాలు ఉన్న రైతులకి సంబందించిన భూములలో బోర్వెల్ తో త్రి పేస్ కరెంట్ ఇప్పించే విదంగా ఆర్వోఎఫ్ఆర్ లో ఉన్నటువంటి సమస్యలను పరిస్కారం చేసే దిశగా ప్రయత్నం చేయాలనీ కోరారు. 2011 లో కాంగ్రెస్ ప్రభుత్వమే కౌలు సాగుదారులను గుర్తించి ఎల్ఈసీ కార్డులు ఇచ్చేటట్లు భూ ఆదికృత సాగుదారుల చట్టం తెచ్చి అమలు చేసింది. గత ప్రభుత్వంలో ఈ కౌలు దారి చట్టం అమలు కాకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యే కి వినతి పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు భీమా రాజు, ఎం రాజేందర్, ఎం గణేష్, రామకృష్ణ, శంకర్ తదితరులు ఉన్నారు.

# మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

### -మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్





వర్ధన్నపేట,03డిసెంబర్(జర్నలిస్ట్ వార్త): మాదిగ జాతి ఐక్యత,అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన కమిటీ కృషి చేయాలని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్ నరా చి ం చా ర ు . సో మ ు వా ర ం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీని రవిందర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ జిల్లా, మండల,గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా క్షేత్రస్థాయి నుండి అన్ని పార్టీలలో వివిధ సంఘాలలో ఉన్న మాదిగజాతిని ఒకే వేదిక మీదకి తీసుకువచ్చే విధంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కమిటీలో వివిధ పార్టీల,సంఘాలను కలుపుకొని కమిటీలో భాగస్వాములను చేశామని తెలిపారు.



### మాస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా జన్ను రాములు

మాస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు జన్ను రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య,రాష్ట్ర కార్యదర్శులు మాతంగి లక్ష్మణ్,గాదె సుధాకర్,ప్రచార కార్యదర్శులు జన్ను నరసయ్య,గ్యార శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మారపెల్లి ఎల్లయ్య,ములుగు మైసయ్య,ఎడ్ల కుమార్,గౌరవ సలహాదారులు ఇమ్మడి విజయ్ పాల్,డాక్టర్ జిలుకర శ్రీనివాస్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కమిటీ సంవత్సరం పాటు పదవి కాలంలో ఉంటూ రాష్ట్రంలో ఉన్న జాతి ఐక్యత,అభివృద్ధి చేయడంలో కృషి చేయాలని కోరుతూ నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీకి రవిందర్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ లో ఏకశిల విద్యార్థులు

### -విజేతలను అభినందించిన తిరుపతి రెడ్డి



ఐనవోలు,03డిసెంబర్ (జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా విద్యా శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ పోటీలలో ఐనవోలు మండలం, ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న ఏకశిల సి.బి.ఎస్.ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి,రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ పోటీలకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి విజేతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణంలో గాలి ఎలా వ్యాపించి ఉందో,మనిషి నిజ జీవితంలో సైన్సు కూడా అలా ఉందని,ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ యుగమని,సైంటిఫిక్ కోణంలో విద్యనార్జించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తేదీ 28 నుండి 30 నవంబర్ వరకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ పోటీలలో వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల నుండి అనేక విభాగాలలో సుమారు ఐదు వందల ప్రాజెక్టులు పోటీ పడగా,రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ పోటీలకు ఎంపికైన ఏకశిల విద్యార్థిని కె జెస్సి 8వ తరగతి ప్రదర్శించిన ఎ గ్లోవ్ ఫర్ వుమెన్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్, జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో 8వ తరగతికి చెందిన ఎన్ రీతిక సింపుల్ డ్రైనేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్ తో ప్రథమ స్థానం సాధించి,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా,10వ తరగతికి చెందిన ఎ సాయిరాం మ్యాతమెటికల్ మాడలింగ్ ప్రాజెక్ట్ తో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో ద్వితీయ స్థానం సాధించారు. ప్రిన్సిపాల్ ఎండి బాబా ప్రసంగిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక ప్రయోగశాలలు ఏర్పాటు చేసి,నిష్ణాతులైన అధ్యాపకులచే శాస్త్రీయ విధానాలని బోధింపచేస్తున్నామని,రాబోయే నవ భారతావనికి యువ సైంటిస్టులుగా తయారుచేయాలనే సంకల్పంతో ముందుకు వెల్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె రవి కిరణ్, గైడ్ టీచర్స్ గుర్రం రమేష్,ఎస్. కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# దివ్యాంగులను గౌరవించడం మన బాధ్యత

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 3,(జర్నలిస్ట్ వార్త): డిసెంబర్ 3 దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ ఆర్ ఐ మిలీనియం ఆడిటోరియంలో మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి అధ్యక్షత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డీసీపీ రవీందర్, డిఆర్ఓ విజయ లక్ష్మి, డిఆర్డీవో కౌసల్య దేవి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు, దివ్యంగ నాయకులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవప్రదంగా చూసుకోవడం మన బాధ్యత అన్నారు. వారికి ఎలాంటి సమస్య ఉన్న నేరుగా వారిని సంప్రదించి, ఎలాంటి సమస్యలైనా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. దివ్యగులకి మనోధైర్యం ఎక్కువగా ఉంటుందని, వారు అనుకుంటే సాదించలేనిదంటూ ఏదీ లేదని మాట్లాడారు. దివ్యాంగులలో చిన్న పిల్లలు ఎవ్వరైనా ఉన్నట్లు అయితే వారి పట్ల శ్రద్ధ తీసుకొని, వారికి ఇష్టమైన ఆటల్లో నైపుణ్యం కల్పించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించుటకు ప్రణాళికలు సిద్ధం చేసి డివైఎస్ఓ సత్యవాణికి తగిన సూచనలు ఇవ్వగలరని, సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు చెందిన జివాంజి దీప్తి జిల్లాకు ఒక మంచి మెడల్స్ తీసుకురాగలిగినట్లే మన దగ్గర ఉన్న మిగతా పిల్లల్ని స్పోర్ట్స్ పట్ల మోటివేషన్ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల నాయకుడు రవీందర్ కోరినట్లు దివ్యంగులకు మీటింగ్ ఏర్పాటు చేసుకొనుటకు భవనం ఏర్పాటు ప్రభుత్వ, ప్రజాప్రతి నిధుల దృష్టికి తీసుకు వెళతానని అన్నారు. ఎంజీఎం లో దివ్యాంగుల కోసం సపరేటుగా కౌంటర్ ఏర్పాటు చేయాలని, కోరిన అంశం పై తీసుకోవలసిన చర్యలపై అడ్మినిస్ట్రేషన్ పరంగా ఎంజీఎం సూపరిడెంట్ తో మాట్లాడి ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడతామని అన్నారు. ఎంజీఎం లో ఓపి నిర్వహణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వచ్చిన గ్రీవెన్స్ పై స్పందించి, 4 సీటర్స్ ఉండే ఒపిని 6 సీటర్స్ కు పెంచడం జరిగిందన్నారు. ఫార్మసీలో 4 సిటర్స్ ఉండే దానిని 10 సీటర్స్ కి పెంచడం, మీరు కోరినట్లు దివ్యాంగుల కౌంటర్ ఏర్పాటు చేయుటకు మంత్రితో మాట్లాడిన త్వరలోనే ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయిస్తామని చెప్పారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ 22న, నిర్వహించిన స్పోర్ట్స్ లో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అండ్ మెమొంటో అందించడమైనది. ఈ సందర్భంగా డీసీపీ రవీందర్ మాట్లాడుతూ దివ్యంగులకి ఎలాంటి సమస్య ఉన్నట్లు అయితే మా శాఖ తరఫున ఎలాంటి సహాయ సహకారాలు అందించుటకు ముందుంటామని వారు అన్నారు. డిఎస్ఓ కిష్టయ్య మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులందరికి అంత్యోదయ కార్డ్స్ అందేలా చూస్తామని చెప్పారు. డిఆర్డిఓ కౌసల్య మాట్లాడుతూ దివ్యాంగులకు మాశాఖ తరఫున పరిష్కరించే సమస్యలు ఉన్నట్లు అయితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కేఎంసి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డి, ఎంజీఎం సూపరిడెంట్ కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు అంబాటి రాజేందర్, బండి చక్రపాణి, సతీష్, భరత్, సునీత, నర్సమ్మ, వీరన్న, రాజు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం ప్రజా సేవకే అంకితం

## 2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వర్ధన్నపేట/డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త):
నా జీవితం ప్రజా సేవకే అంకితమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ పాఠశాల విద్యార్థులతో వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిల్లలతో మున్సిపల్ కార్యాలయం వరకు 2కె రన్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల అర్బన్ డే సందర్భంగా వర్ధన్నపేట టౌన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ లో మైనారిటీ పాఠశాల విద్యార్థులతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కోసం 40శాతం డైట్ చార్జీలు పెంచిన సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలకు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయించామనితెలిపారు .క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు తన స్వంత నిధులతో కావాల్సిన కిట్లను అందిస్తామన్నారు. బిఆర్ఎస్,బిజెపి పార్టీలు గత పదేళ్లలో విద్యార్థుల సంక్షేమం కోసం ఆలోచన కూడా చేయాలేదు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ముందుకు వెళు_తున్నామన్నారు.అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఏడాది కాలంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో పదేళ్లలో లేని అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ ప్రజలకు అండగా ఉంటునడన్నారు. ప్రజా సేవకోసం తన జీవితాన్ని అంకితం చేస్తామని తెలిపారు. ప్రజల్లో చేస్తున్న సేవలను ఓర్వలేక కావాలని కాంగ్రెస్ పార్టీ, పై అబండాలు వేస్తున్నారని వారికీ ప్రజలే బుద్ధి చెపుతారన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ,మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్,కౌన్సిలర్లు తుమ్మల రవిందర్,సమ్మెట సుదీర్ గౌడ్,మంచాల రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,మాజీ జడ్పీటీసీ కమ్మగోని





ప్రభాకర్ గౌడ్,నాయకులు పోశాల వెంకన్న, పత్రి భాను ప్రసాద్,సీఐ శ్రీనివాస్,ఎస్ఐలు చందర్, రాజు కుమార్,మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ వసుకుల రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

## - కలెక్టర్ కి వినతి సమర్పించిన యూనియన్ సభ్యులు



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 3,(జర్నలిస్ట్ వార్త):
టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రాంకిషన్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కి వినతి పత్రం సమర్పించారు. గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన జేపిఎస్ లను రెగ్యులరైజేషన్ చేయుటకు, ఒపీస్ ల జీతాలు ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లించాలని, అర్హులైన ఓపిఎస్ ల ను జేపీఎస్ లగా కన్వర్షన్ చేయలని, గ్రామ పంచాయతీలలో గత 15 నెలలుగా పెండింగ్ లో ఉన్న చెక్కులను విడుదల చేయుటకు, గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం తరపున నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తామని, ఉద్యోగులుగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కల్లేపు సదానందం, టిఎన్జిఓస్ జిల్లా నాయకులు రామకృష్ణ, గణేష్, పంచాయతీ కార్యదర్శులు సంఘ నాయకులు కిరణ్, రాజు, విజేందర్, వీరేష్, సురేష్, అనిల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీ

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా







వరంగల్ బ్యూరో, డిసెంబర్ 3,(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తనిఖీ చేశారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏఏ విధులు నిర్వర్తిస్తున్నారన్న విషయమై తహశీల్దార్ ఇక్బాల్ ని అడిగి తెలుసుకున్నారు. భద్రపరిచిన రికార్డులు, వీడియో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఆదార్ కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలను నేరుగా కలిసిన కలెక్టర్, మండల కార్యాలయం సిబ్బంది పనితీరు ఎలా ఉంటుందని విచారించారు. ప్రజల నుంచి సానుకూలంగా స్పందన వచ్చింది. కార్యాలయం ఆవరణలో యేండ్ల క్రితం నుండి ఉన్న చెట్లు, వాటి వివరాలు కనుక్కున్నారు. కార్యాలయంలోకి వచ్చే ప్రజల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ జరిగేలా చూడాలని, అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త చెదారం తొలగించి, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ని ఆదేశించారు. వారి వెంట వరంగల్ తహశీల్దార్ ఎండీ ఇక్బాల్, డిప్యూటీ తహశీల్దార్ సుమన్, ఏఎస్ఓ వెంకన్న, ఆర్ఐలు కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్‌లో పులి భయం

## భయాందోళనలకు గురవుతున్న ప్రజలు



ఆదిలాబాద్, డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచరిస్తుందని కొంతమంది పాత వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో గ్రామీణ ప్రజలు సోమవారం భయాందోళనకు గురయ్యారు. పత్తి తీసేందుకు వెళ్లిన మహిళలు భయంతో ఇంటిబాట పట్టారు. కొంతమంది పులి సంచారం నిజమా? అబద్దమా అని ఆయా గ్రామాల వారికి ఫోన్‌లు చేసి తమ సందేహాన్ని నివృత్తి చేసుకున్నారు. దీంతో పాటు మండలంలోని యాపల్‌గూడ పంచాయతీ పరిధిలోని రాములగూడలో ఓ మహిళ పులి అడుగు జాడలను చూసినట్లు చెప్పడంతో స్థానికంగా కలకలం రేపింది. సమాచారమందుకున్న అటవీ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని అడుగులను పరిశీలించారు. ఆ తర్వాత తంతోలి, అంకోలి, కొత్తూరు, చింతగూడ గ్రామాల్లో బెబ్బులి సంచరిస్తుందంటూ కొంతమంది సామాజిక మాధ్యమం వేదికగా వదంతులను సృష్టించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయం భయంగా బిక్కుబిక్కుమంటూ పొలాల నుంచి ఇంటికి చేరుకున్నారు. వాంకిడి మండల కేంద్రానికి సమీపంలోని పత్తి చేనులో పులి కనిపించింది అనే వార్త కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఇటన్‌కర్ తుకారాం అనే వ్యక్తికి పత్తి చేనులో సోమవారం ఉదయం 7గంటల సమయంలో బెబ్బులి కనిపించింది. పాలేరు మారుతి పురుగుమందు పిచికారీ చేస్తుండగా కనిపించడంతో అతడు వెంటనే గ్రామానికి వచ్చి గ్రామస్థులు, అటవీ అధికారులకు ఈ సమాచారం తెలియజేశారు. అనంతరం ఆ స్థలాన్ని సందర్శించి పరిశీలించగా పాదముద్రలు స్పష్టంగా కనిపించక పోవడంతో పులి కాకపోయి ఉండవచ్చని ఫారెస్ట్? ఉపరేంజి అధికారిణి ఝాన్సీలక్ష్మి, బీట్ అధికారి శ్రీనివాస్‌లు వెల్లడించారు. ఇదిలా ఉండగా తాను చూసింది పులేనని మారుతి స్పష్టం చేస్తుండటం వల్ల వాంకిడితో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే పత్తిని ఏరేందుకు వెళ్లిన వారు ఇంటి బాటపట్టారు. ఆదివారం ఉదయం ఇదే ప్రాంతానికి సమీపంలోని కాలువలో దుప్పి ప్రమాదవశాత్తు పడిపోగా అధికారులు దానిని బయటకు తీసి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దుప్పిని వేటాడుతూ వచ్చిన బెబ్బులి అది కాలువలో పడిపోవడంతో సమీప చేనులో ఉండవచ్చని స్థానికులతో పాటు ఫారెస్ట్? శాఖ సిబ్బంది భావిస్తున్నారు. పాదముద్రలు చూపిస్తామని స్థానికులు చెప్పినప్పటికీ అధికారులుపట్టించుకోలేదని ఆరోపించారు. కాగా మండల కేంద్రంలో పంచాయతీ అధికారులు పులి సంచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు.

# ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

హైదరాబాద్,డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన..

# తెలుగు టీచర్‌కి దేహశుద్ధి




మంచిర్యాల డిసెంబర్ 03(జర్నలిస్ట్ వార్త): తల్లిదండ్రుల స్థానం తరువాత నిలిచే గురువు, విద్యార్థుల పట్ల కీచక చర్యలకు పాల్పడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కీచక గురువుకు చెప్పులతో కొట్టిన ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల బాలికల పాఠశాలలో సంచలనం సృష్టించింది. జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయుడు సత్యనారాయణ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని మానసిక ఇబ్బందులకు గురిచేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు. ఈ విషయాన్ని కొందరు విద్యార్థినులు ముందుగా ఉపాధ్యాయులకు చెప్పడంతోవారు స్పందించి ఆయనను అడగడంతో రెండు రోజులు సదరు ఉపాధ్యాయుడు మితిమీరి విద్యార్థినుల పట్ల ఇంకా అసభ్యంగా ప్రవర్తించాడు. మద్యం సేవించి మంగళవారం పాఠశాలకు వచ్చి ఇబ్బందులకు గురిచేయడంతో బాధిత విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో పలువురు తల్లులు పాఠశాలకు వచ్చి ఆయనను నిలదీయడంతో గోడ దూకి పారిపోబోయాడు. ఉపాధ్యాయుడిని పాఠశాల బయట పట్టుకొని చెప్పులతో కొట్టి సన్మానించారు. మహిళలు రోడ్డుపైనే తనను చితకబాదడంతో తప్పయిందని చివరకు వేడుకున్నాడు. అయినప్పటికీ మహిళలు చెప్పులతో ఆయనను చితక బాదారు.



# ఎల్లో ఎల్లో శ్రద్ధా ఫెల్లో


సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. 2008లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు ఇప్పటికీ సినిమాలు, సిరీస్‌ల్లో అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ కన్నుల విందు చేస్తోంది. సినిమాలతో కంటే ఈమెకు అందాల ఆరబోత ఫోటోలతో ఎక్కువ పాపులారిటీ వచ్చింది అనే టాక్ ఉంది. ఆ విషయం పక్కన పెడితే మరోసారి ఈ అమ్మడు అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఈసారి ఎల్లో డ్రెస్‌లో మెరిసిన శ్రద్ధా ని చూసి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. రెగ్యులర్‌గా శ్రద్ధా దాస్ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం, అవి సోషల్ మీడియాలో వైరల్ కావడం చాలా కామన్‌గా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదే జరిగింది. ఈసారి ఎల్లో డ్రెస్‌లో కన్నుల విందు చేస్తోంది. ఎల్లో ఎల్లో అంటూ ఈ అమ్మడి అందాన్ని ఎన్నో రకాలుగా అభిమానులు వర్ణిస్తూ వస్తున్నారు. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే ఈమె అందాల ఫోటోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టైట్ డ్రెస్‌లో థైస్ అందాలను చూపడంతో పాటు, క్లీ వేజ్ షో చేస్తున్న శ్రద్ధా అందాల జాతరకి అంతా వావ్ అంటూ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఈ ఫోటోలు శ్రద్ధా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని గంటల్లోనే వేలల్లో లైక్స్ పడ్డాయి. దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా తన ఫాలోవర్స్ సంఖ్యను అంతకంతకు పెంచుకుంటూ వస్తోంది. హీరోయిన్‌గా పెద్దగా ఆఫర్లు రాకున్నా ఇలా అందాల ఆరబోత పోటోలతో ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తోంది. 1991, మార్చి 4న ముంబైలో బెంగాలీ తల్లిదండ్రులకు జన్మించిన శ్రద్ధా దాస్ జర్నలిజంలో బ్యాచిలర్ ఆఫ్ మాస్ మీడియా పట్టభద్రురాలు. తండ్రి వ్యాపారవేత్త కాగా, తల్లి వైద్యురాలు. అయినా ఆమెకు మీడియా వైపు ఆసక్తి ఉండేది. అందుకే మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ చేసింది. డిగ్రీ చదివే రోజుల్లోనే శ్రద్ధా దాస్‌కి థియేటర్ ఆర్ట్స్‌లోనూ ప్రావిణ్యం దక్కింది. అప్పుడప్పుడు స్టేజ్ షోలు ఇవ్వడం వల్ల నటన వైపు ఆసక్తి కలిగింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశం రాగానే వదులుకోకుండా వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంది.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న వరుణ్‌తేజ్

కొండగట్టు అంజన్న ఆలయాన్ని మెగా హీరో వరుణ్ తేజ్ సందర్శించారు. మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న వరుణ్ తేజ్‌కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వరుణ్ తేజ్ ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని వరుణ్ తేజ్ తెలిపారు. కాగా, వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన చిత్రం మట్కా . పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో భారీ అంచనాల మధ్య నవంబర్ 14న గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం డిజాస్టర్‌గా నిలిచింది. వరుణ్ తేజ్ పర్‌ఫార్మెన్స్ పరంగా అదరగొట్టినా.. కథనం బెడిసి కొట్టడంతో బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. థియేటర్స్‌లోకి వచ్చి నెలరోజులు కూడా కాకుండానే ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# శివాజీగా కాంతార హీరో రిషబ్‌శెట్టి





కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి . ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.

# రివ్యూలు బ్యాన్ చేయాలంటూ పిటిషన్.. తిరస్కరించిన హైకోర్ట్!

యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో సినిమా రివ్యూలపై నిషేధం విధించాలంటూ తమిళ సినీ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (టీఎఫ్‌ఏపీఏ) దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. థియేటర్లలో సినిమాలను విడుదల చేసిన తేదీ నుండి మూడు రోజుల పాటు రివ్యూలు ఇవ్వడాన్ని నియంత్రించాలని కోరుతూ తమిళ నిర్మాతల సంఘం ఇటీవల కోర్టును ఆశ్రయించగా.. మంగళవారం ఆ పిటిషన్ ను స్వీకరించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. రివ్యూలు సినిమా రిజల్ట్ ను ప్రభావితం చేస్తున్నాయని, ముఖ్యంగా పెద్ద సినిమాలు నష్టపోతున్నాయని తమిళ నిర్మాతల మండలి భావిస్తోంది. ఈ నేపథ్యంలో రివ్యూలను బ్యాన్ చెయ్యడమే కాకుండా.. ఆన్‌లైన్ ఫిల్మ్ క్రిటిక్స్ కోసం మార్గదర్శకాలను రూపొందించడానికి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖతో పాటు తమిళనాడు ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజిటల్ సేవల విభాగానికి దిశానిర్దేశం చేయాలని టీఎఫ్‌ఏపీఏ పిటిషన్ లో పేర్కొంది. అయితే జస్టిస్ ఎస్.సౌంథర్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ రిట్ పిటిషన్‌ను తిరస్కరించింది. థియేటర్ల పరిసరాల్లో పబ్లిక్ టాక్ తెలుసుకునే యూట్యూబ్ ఛానల్స్ ను నియంత్రించాలని తమిళ నిర్మాతల మండలి ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పబ్లిక్ ఒపీనియన్ పేరుతో థియేటర్ల వద్ద రివ్యూలు తీసుకోవడం సినిమా ఫలితంపై ప్రభావం చూపిస్తోందని.. 'ఇండియన్ 2', 'వేట్టయన్' 'కంగువ' లాంటి సినిమాలు దీని వల్లనే నష్టపోయాయని పేర్కొన్నారు. అందుకే ఇకపై థియేటర్ యజమానులు యూట్యూబ్ ఛానళ్లను సినిమా హాళ్ల ప్రాంగణంలోకి అనుమతించకూడదని ఆదేశాలు జారీ చేశారు. %ూశ్రీంశీ =ఘుఎ% - నగరం నడిబొడ్డున గ్రాండ్‌గా 'పుష్ప 2' ఈవెంట్.. క్రెడిట్ మొత్తం వారికే దక్కుతుందా? "సినిమా రివ్యూల పేరుతో వ్యక్తిగత దాడులు, విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి చర్యలను ఖండిస్తున్నాం. సినిమాల్లోని లోపాలను విమర్శించే హక్కు జర్నలిస్టులందరికీ ఉంది. అయితే ఇది కేవలం సినిమాకి మాత్రమే పరిమితం అవ్వాలి. కానీ దర్శక నిర్మాతలు, హీరోలపై వ్యక్తిగత దాడులకు పాల్పడటన్ని, వారిపై తమ ద్వేషాన్ని వెళ్లగక్కడానికి సినిమా రివ్యూలను ఒక సాధనంగా ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. సినిమాలోని లోపాలను, తప్పులను ఎత్తిచూపే ప్రమాణాల వంటివారు ఫిలిం క్రిటిక్స్. కానీ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే క్రమంలో సినిమా మొత్తాన్ని విమర్శించడం, వ్యక్తిగత దాడులు చేయడం సినిమా ఇండస్ట్రీని సర్వనాశనం చేయడమేనని అసోసియేషన్ భావిస్తోంది" "సినిమా గురించి ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుంది. విమర్శకులు తమ అభిప్రాయాలను అందరి అభిప్రాయాలుగా ప్రజలకు అందించడం మానుకోవాలి. సినిమాని మూడు గంటల వినోదంగా మాత్రమే చూడకుండా, సమాజానికి అన్యాయం చేసినట్టు మాట్లాడటం ఆమోదయోగ్యం కాదని భావిస్తున్నాం. సినిమాలను సమీక్షించే హక్కు క్రిటిక్స్ కి ఉంటుంది. అయితే వ్యక్తిగత దురుద్దేశంతో సినిమాపై ద్వేషం వెళ్లగక్కకుండా జర్నలిస్టులందరూ సినిమా రివ్యూలు రాయవలసిందిగా కోరుతున్నాము. సినీ ఇండస్ట్రీని బతికించడానికి జర్నలిస్టులు తగినవిధంగా విమర్శలు చేస్తారని ఆశిస్తున్నాం" అంటూ



తమిళ సినీ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఓ బహిరంగ లేఖ రాసింది. ఈ క్రమంలోనే మూడు రోజుల పాటు సోషల్ మీడియాలో రివ్యూలను బ్యాన్ చెయ్యాలని పిటిషన్ వేస్తే, కోర్టు దాన్ని రిజెక్ట్ చేసింది. ఇదిలా ఉంటే కోలీవుడ్ లో మాదిరిగానే టాలీవుడ్ లో కూడా థియేటర్ల దగ్గర ఆడియన్స్ ఒపీనియన్స్ తెలుసుకోడాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతాయని ఇటీవలి ప్రెస్ మీట్ లో దిల్ రాజు తెలిపారు. తమిళనాడులో సక్సెస్ ఫుల్ అయితే ఆటోమేటిక్ గా తెలుగు రాష్ట్రాల్లోనూ ఇంప్లిమెంట్ చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఒకవేళ ఆ దిశగా ప్రయత్నాలు జరిగితే.. ఈ డిజిటల్ యుగంలో పబ్లిక్ టాక్ ను, రివ్యూలను నియంత్రించడం ఎంతవరకూ సాధ్యమవుతుందనేది చూడాలి. అయినా బాగున్న సినిమాని రివ్యూలు కూడా ఏమీ చేయలేవని అనేక సందర్భాల్లో ప్రూవ్ అయింది. కాబట్టి ఫిలిం మేకర్స్ సమీక్షలు అడ్డుకోవడం కంటే మంచి సినిమాలు తీయడం మీద దృష్టి పెట్టాలని నెటిజన్లు సూచిస్తున్నారు




# వీరమల్లులో పవన్ బిజీబిజీ



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు. రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండింగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్. ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి పొటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్ కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.